"ఉత్తిష్ఠ నరశార్దూలా
కర్తవ్యం దైవ మాహ్నికం "

సుప్రభాతం చెవిన పడేసరికి కిరణ్ బద్ధకంగా కళ్ళు తెరిచాడు శ్రావ్యంగా వినవస్తున్న సుప్రభాతం కిరణ్‌ని ఇక పడుకోనివ్వలేదు

బాత్‌రూమ్ వైపు వెడుతూ వాసంతి కోసం చూశాడు స్టోర్ రూముగా అవతరించి, పూజా మందిరంగా మారిన చిన్నగదిలో వాసంతి పూజ చేసుకుంటోంది

కిరణ్‌కి చిరాకు వేసినా, ఏకాగ్రతగా పూజ చేసుకుంటున్న వాసంతిని చూస్తే ముచ్చటగా కూడా అనిపించింది

కమలమ్మగారు వంట ప్రయత్నంలో ఉంది కిరణ్ ముఖం కడుక్కుని, స్నానంచేసి వచ్చాడు వాసంతి ప్రశాంతమైన వదనంతో చిరునవ్వు లొలికిస్తూ కాఫీ తెచ్చింది

కడిగిన ముత్యంలా ఉన్న వాసంతిని చూసి కళ్ళెగరేస్తూ సన్నగా ఈల వేశాడు

అతని ఉద్దేశం గ్రహించిన దానిలా చప్పున రెండడుగులు వెనక్కివేసి "దూరం దూరం ! అత్తయ్యగారు పిలుస్తున్నారు" అంటూ తుర్రు మంది

ఇదిరోజూ జరిగే తతంగమే! అయినా సరే కిరణ్‌కి ఎప్పటికప్పుడు కొత్తగా, హాయిగా ఉంటుంది

కిరణ్ కాఫీ త్రాగి కప్పు టేబిల్‌మీద పెడు తూంటే, తనూ వాసంతి తీయించుకున్న ఫోటో కనిపించింది అప్పటికి, ఇప్పటికీ కూడా వాసంతిలో ఏ మార్పులేదు పెళ్ళయిన తర్వాత స్త్రీకి పెద్ద రికం వస్తుందంటారు వాసంతిని చూస్తే ఎవ్వరూ ఆ మాట నమ్మరు

అయిదు సంవత్సరాల క్రితం కిరణ్ బావగారు తిరుపతి నుండి వస్తూ యాక్సిడెంట్‌లో పోయారు రెండు నెలలు తిరగనేలేదు శ్రీశైలం క్యాంపునుండి తిరిగివస్తూ జీప్ యాక్సిడెంటయి తండ్రి కూడా పోయారు

కిరణ్‌కి అప్పుడే కొత్తగా ఉద్యోగం వచ్చింది తండ్రి పోవడంతో కుటుంబ బాధ్యత మీద పడింది దానికి తోడు భర్తపోయిన దుఃఖంలో అక్క, పెళ్ళి కాని చెల్లెలు వనజ ఎదురుగా కనిపిస్తుంటే కిరణ్ గుండె బేజారై పోయింది

భర్త ఉద్యోగం వసుధకు రావడంతో కొడుకుని తీసుకుని విజయవాడ వెళ్ళిపోయింది తల్లి ఏడ్చి మొత్తుకున్నా వినలేదు కొడుకుని ఉంచడానికికూడా ఒప్పుకోలేదు

చెల్లెలు వనజకి తనే సంబంధం చూసి పెళ్ళి

చేశాడు ఆ అప్పలు, సంసారం చూసి కిరణ్ గుండెల్లో రాయి పడ్డట్టయింది

"నువ్వూ పెళ్ళి చేసుకోరా కిరణ్" అంటూ తల్లిపోరటం మొదలు పెట్టింది తండ్రి చాటున ఏ చీకూ చింతా లేకుండా పెరిగిన కిరణ్‌కి ఈ అప్పలు సంసార లంపటం చూసి హడలు పుట్టుకొచ్చి "పెళ్ళొద్దు మొర్రో! కొన్నాళ్ళు ఫ్రీగా బ్రతకనీ" అంటూ త్రోసేశాడు

రెండేళ్ళు గిర్రున తిరిగి పోయాయి ఈలోపు కిరణ్ అప్పలు చాలా తీర్చేశాడు ఈ మధ్యలో వనజ పురుళ్ళూ, పుణ్యాలూ అంటూ వచ్చినా పెద్ద ఇబ్బందేమీ అనిపించలేదు

కమలమ్మగారు కొడుకు చెవిలో అరిచీ, అరిచీ ఇక చివరికి కూతుళ్ళకే వదిలేసింది అతని పెళ్ళి విషయం వసుధ బాగా పట్టు బట్టింది ఆ సమయంలోనే వనజ మా అత్తగారికి తెలిసినవాళ్ళు అంటూ సంబంధం పట్టుకొచ్చింది

"నేను చేసుకోను అందులో పల్లెటూరంటున్నావు అసలే వద్దు పూజలూ, వ్రతాలూ అంటూ నా ప్రాణం తీస్తారు అందులో చాదస్తపు బామ్మగారి చేతుల్లో పెరిగిందన్నావు" అన్నాడు చిరాకు పడుతూ

"పిల్ల బి ఏ కూడా చదివిందిరా" అంది కమలమ్మగారు నచ్చచెప్తూ

"ఈ సిటీలో నే నొక్కడినే చావలేనమ్మా ఉద్యోగం చేసే అమ్మాయి కావాలి" అంటూ త్రోసి పుచ్చాడు

"ప్చ్! బంగారం లాంటి పిల్ల సాంప్రదాయ కుటుంబం" అంటూ సణుక్కుంటూ తల్లి ఫోటోని టేబుల్‌మీద పడేసి వెళ్ళిపోయింది

కిరణ్ కాఫీ కప్పు టేబుల్‌మీద పెడుతూ యదాలాపంగా ఫోటో చూశాడు మరుక్షణం అతని చేతుల్లో వుందా ఫొటో సిటీలో రకరకాల అమ్మాయిల్ని చూసి ముఖం మొత్తిన కిరణ్ అమాయకంగా, చక్కటి కను ముక్కు తీరులో, విశాలమైన కళ్ళతో ఉన్న ఆ అమ్మాయిని చూసి సంబరపడి పోయాడు

ముఖ్యంగా ఆ కళ్లల్లోఉన్న ముగ్ధత్వం కిరణ్‌ని పట్టి నిలబెట్టటంతో ఆ రాత్రంతా అతను ఆ ఫొటోని చూస్తూనే బ్రతికాడు

'ససేమిరా' వీల్లేదు అంటూ తారాజువ్వలా లేచిన కొడుకు పెళ్ళి చూపులకు బైలు దేరటంతో కమలమ్మగారు సంతోషపడి పోయింది

కాకినాడ వెళ్లి వనజని తీసుకుని వెళ్లారు కాకినాడ దగ్గరున్న చిన్న పల్లెటూరది

బామ్మగారు పక్కా పల్లెటూరు పద్ధతిలో పెళ్ళికూతుర్ని తీసుకొచ్చి చాపమీద కూర్చోబెట్టింది

దేవుడంటే నమ్మకంలేని కిరణ్, ఆ ఇంటి వాతావరణాన్ని, బామ్మగారి ఆచారాలనీ, బుద్ధిగా, పొందిగ్గా చాప మీద కూర్చున్న ఆ బి ఏ చదివిన పెళ్ళికూతుర్ని చూసి అసంతృప్తి పడ్డాడు

ఫోటోలో అద్భుతంగా కనిపించిన ఆ అమ్మాయి బాగా తెల్లగా ఉంటుందనుకున్న కిరణ్, చామన ఛాయగా ఉండటంతో నిరుత్సాహ పడిపోయాడు

ఆ అమ్మాయి దొంగచూపులు చూడబోయి కిరణ్‌కి పట్టుబడిపోయింది ఆకళ్ళల్లోని ముగ్ధత్వం, అమాయకత్వం నిండిన ముఖం, సౌమ్యత, కిరణ్ మనసుని పట్టి గాలం వేయటంతో "మీ పేరు" అన్నాడు

"వాసంతి" నెమ్మదిగా అంది

అంత చదువుకున్న అమ్మాయి అయినా కుదురుగ్గా ఉండటంతో కమలమ్మగారి ముఖం వికసించింది తల్లీ కూతుళ్ళిద్దరూ ఏవో ప్రశ్నలు వేశారు వాసంతి నెమ్మదిగానే సమాధానాలిచ్చింది

"ఈ లమ్మాయి నిజంగా బి ఏ చదివిందా?" అన్న అనుమానం వచ్చి ఏదో అనబోతుంటే వనజ "మా ఆడపడుచు లక్ష్మి క్లాస్‌మేట్ కూడారా" అని చెప్పింది

కిరణ్ నోట్లో మాట నోట్లోనే ఆగిపోయింది

వాసంతి వెళ్ళిపోయింది

"పిల్ల మహాబాగుందిరా" అని వాళ్ళు అంటుంటే అప్పటికే కిరణ్ మనసు "హా! వాసంతీ" అంటూ ఆ అమ్మాయి వెంటబడి పరిగెత్తుకుంటూ వెళ్ళిపోయింది

పెళ్ళి నిశ్చయమైంది తిరపతిలో పెళ్ళి చేస్తాం మొక్కు ఉంది అన్నారు

కిరణ్ ఎగిరిపడి "రాట్ వీల్లేద"న్నాడు

"మొక్కు బాబూ! చెల్లించకపోతే మంచిది గాదు" అన్నారు నీళ్ళుగారిపోతూ

తిరుపతిలో చేసుకోవటం ఇష్టం లేదు కిరణ్‌కి అలాగని వాసంతిని ఒదలుకోడానికి సిద్ధంగా లేడు అతను ఇలా మధన పడుతూండగానే మళ్ళీ కబురొచ్చింది

ఈ మొక్కు గురించి బంగారం లాంటి పిల్లాడిని వదులుకోడానికి ఇష్టపడని బామ్మగారు ఏడుకొండలవాడికి దణ్ణంపెట్టి "పెళ్ళిచేసి ఇద్దర్నీ కొండకి పంపిస్తాను మన్నించు" అంటూ దేవుడినే శరణు జొచ్చుటంతో కిరణ్ ఊపిరి పీల్చుకున్నాడు

పెళ్ళయిపోయింది బామ్మగారు తిరుపతి అంటుంటే 'వెడతాం' అంటూ అప్పటికి దాటేశాడు తర్వాత ఆషాఢ మాసం వచ్చింది శ్రావణమాసంలో 'నోములు పట్టించాలి' అంటూ ఇంకో అడ్డు పుల్లేసింది

ఆషాఢ మాసాన్నే తిట్టుకుంటున్న కిరణ్ శ్రావణమాసం అంటూ మళ్ళీ ఆలస్యం చెయ్యటంతో తల్లి దగ్గర ఎగిరిపడ్డాడు "అందుకే ఆ చాదస్తపు పల్లెటూరమ్మాయిని చేసుకోను అని మొత్తుకుంది ఆవిడగారి పూజలు, వ్రతాలు అంటూ యిప్పుడే ముసల్దయి పోతుంది" అంటూ—

"ఆచారాలు బాబూ" అంటూ కమలమ్మగారు ఊరడించింది

వాసంతి కాపురానికి వచ్చింది రాగానే మొట్ట మొదటి ప్రశ్న "తిరుపతి ఎప్పుడు వెడదాం?"

కిరణ్ ఎలాగో వాసంతిని ఏమార్చాడు బామ్మగారు దిగబడి కిరణ్‌ని ఓ గంటసేపు బ్రతిమాలి, తను దగ్గరుండి ప్రయాణం చేయించి, దేవుడి దర్శనం చేసి "ఆలస్యమైపోయింది స్వామీ! మన్నించు" అంటూ చెంపలేసుకుంటుంటే నిజం చెప్పద్దూ కిరణ్‌కి మహా జాలి వేసింది

వాసంతికి ప్రతిరోజు నిద్ర లేవగానే స్నానంచేసి పూజ చేసుకోవటం అలవాటు చిన్నతనం నుండి ప్రతి నిత్యం ఇంటిదగ్గరున్న శివాలయానికి వెళ్ళి ప్రదక్షిణాలు చేసి దణ్ణం పెట్టుకొచ్చేది పెళ్ళి గొడవ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ, బంధువులింట్లో వుండి బి, ఏ పాసయింది కాలేజీలో కూడా ఎవ్వరితో కలిసేది కాదు పిరికితనం అని అందరూ నవ్వేవారు మంచి సంబంధం కుదరక రెండేళ్లు ఉండిపోయింది వచ్చే సంబంధాలు బామ్మగారికి ఓ పట్టాన నచ్చేవి కావు

పొరబాటున బామ్మగారికి ఏదైనా సంబంధం నచ్చిందంటే అది కుదిరేది కాదు ఈ పల్లెటూరి పిల్ల, అమాయక్కప్పిల్లతో చాలా కష్టం సుమండీ! ఇంత నెమ్మత్తనం ఈ రోజుల్లో ఎందుకు పని కొస్తుదీ అని నాలుక చప్పరించేవాళ్ళు

ఆ సౌమ్యత, ఆ అమాయకత్వమే కిరణ్‌ని ఆకర్షించి నాస్తికుడైనా, తన అభిప్రాయాలకు సరిపడకపోయినా, వాసంతిని పెళ్లి చేసుకునేలా చేసింది

ఎదుటివారి అభిరుచులను ఖండించినా అడ్డు పడేవాడు కాకపోవటం మూలాన వాసంతికి కష్టం అనిపించలేదు పూజ చేసుకుంటే దణ్ణం పెట్టుకోక పోయినా ప్రసాదానికి మటుకు రంచన్‌గా వచ్చి "నా ప్రసాదం" అంటూ చిన్నపిల్లాడిలా అల్లరి చేస్తాడు

వాసంతిని పెళ్ళి కావటం లేదని బామ్మగారు చాలా మొక్కులే మొక్కింది అందులో ఒకటి వాసంతినే స్వయంగా మొక్కుకోమంది శివభక్తురాలు కావటంతో 'భర్తతో శ్రీశైలం వస్తాను' అని మొక్కుకుంది

గుళ్ళూ, గోపురాలూ అంటేనే మండిపడే భర్తని తీసుకుని శ్రీశైలం ఎలా వెళ్లాలో తోచ లేదు 'కావాలంటే ఒక్కత్తెవే వెళ్లు' అన్నాడు

'జంటగా వస్తానని మొక్కుకుని ఒక్కదాన్ని ఎలా వెళ్లటం' వాసంతికి కోపం వచ్చింది భార్య కోపాన్ని ఏమాత్రం లక్ష్యపెట్టని కిరణ్ తేలిగ్గా నవ్వేశాడు

పెళ్ళయి మూడేళ్ళయినా వాసంతి కడుపు పండలేదు కమలమ్మగారు దిగులు పడిపోయింది "పుడతారు లేవోయ్ పిల్లలకేం భాగ్యం" అంటూ కిరణ్ తేలిగ్గా కొట్టిపారేస్తాడు

"చేసిన మొక్కే చెల్లించనప్పుడు ఏం పని జరుగుతుంది ఏం కలిసి వస్తుంది" వాసంతి అనుకుంటుంది మనసులో

ఏం కావాలన్నా ఇట్టే అమర్చే కిరణ్ ఈ చిన్న కోర్కె ఎందుకు తీర్చడో వాసంతికి అర్థంకాదు

ఏది ఏమైనా వాసంతి కోరిక కోరిగ్గానే మిగిలి పోయింది

* * *

కిరణ్ నిట్టూర్చాడు 'తనకు గుళ్ళూ గోపురాలంటే ఎందుకు అయిష్టమో వాసంతి కేం తెలుసు' అనుకుంటూ ఫోటో టేబుల్ మీద పెట్టేశాడు వాసంతికి ఈ పూజల పిచ్చేమిటో అర్థంకాదు

పెళ్ళయిన కొత్తల్లో ఇద్దరూ కూరల కోసం బజారుకు వెళ్ళారు "ఏమండీ! శంకర మఠం ఎప్పుడూ చూ ్పదు గుళ్ళొకెడదాం" అంది ఆశగా

కిరణ్ ముఖం చిట్లించి 'అబ్బా' అనబోతుంటే "సరదాగా వెడదామండి సినిమా కెళ్ళడం లేదా

పార్కుకి వెళ్ళడం లేదా!'' అంటూంటే కాదన లేకపోయాడు

తీరా గేటు దగ్గరికి రాగానే 'చెప్పులు పోతాయి నేను కాపలా కాస్తాను నువ్వెళ్ళిరా'' అన్నాడు

వాసంతి ఉత్సాహం మీద నీళ్ళు చల్లినట్టయింది ''వద్దులేండి'' అంటూ గిర్రున వెనక్కి తిరగబోతుంటే వాసంతిని ఆపేసి భుజాలుపట్టి త్రోశాడు

వాసంతి వెళ్ళి గంటకొట్టి దణ్ణం పెట్టుకుని ఒక్క నిముషం అలా కూర్చున్నాననిపించి తిరిగొచ్చింది ఆ ముఖంలోని నిర్మలత్వం అంటే కిరణ్ కి ఎంతో ఇష్టం

''ఏమని దణ్ణం పెట్టుకున్నావు'' నవ్వుతూ అన్నాడు

''ఎందుకూ''

''తెలుసుకుందామని''

''నిజంగా చెప్తున్నాను మావారు నాస్తికులు నీ మీద ఏమాత్రం నమ్మకంలేదు ఇక ఏజన్మలోనూ నన్ను ఆస్తికురాలుగా పుట్టించకు అని''

కిరణ్ చప్పున ఆగి ''అదేమిటి'' అన్నాడు ఆశ్చర్యంగా

''అంతకన్నా నేనేం చెయ్యగలను'' వాసంతి గొంతులో నిస్పృహయత

ఒక క్షణం భార్యని పరీక్షగా చూసి చప్పున భుజం పట్టి గిర్రున తిప్పేస్తూ ''పద! నేనూ వస్తాను మళ్ళీ వెడదాం'' అన్నాడు

''మీరు నా కన్నీళ్ళు తుడవడానికేం రానక్కర్లేదు'' చిరుకోపంగా అంది

కిరణ్ మెరుస్తున్నకళ్ళతో అన్నాడు ''ఎందుకు అక్కర్లేదు ఆ దేవుడి కన్నా నీ పతి దేవుడికి ఎక్కువ ప్రిఫరెన్స్ ఇచ్చావు కాబట్టి ఆ ఆనందం కోసమైనా వస్తాను'' అన్నాడు

భార్య తన్ని మారమనకుండా తననే మార్చమని దేవుడిని కోరటం అతనికి అంతులేని సంతోషాన్నిచ్చింది

ఇద్దరూ వెళ్ళారు కిరణ్ వాసంతితో పాటు బుద్ధిగా ప్రదక్షిణాలు చేశాడు వాసంతితో పాటు బుద్ధిగా గంటకొట్టి దణ్ణం పెట్టుకున్నాడు

వాసంతి అతని నుదుట అమ్మవారి కుంకుమ, శివుని విభూతి కూడా పెట్టింది ఇద్దరూ తీర్థం తీసుకుని అక్కడ కూర్చుని ఓ అరగంట సరదాగా మాట్లాడుకున్నారు

చివరికి లేస్తూ ''మీ దేవుడికి నా థ్యాంక్స్ చెప్పు'' అంటుంటే వాసంతి నవ్వింది ఎంతో అరుదుగా నవ్వే నవ్వది

ఆ రోజు సోమవారం వాసంతి సోమవారం నాడు చాలా నిష్టగా వుంటుంది ఒక్కపూటే భోజనం చేస్తుంది

కిరణ్ స్నానం చేసి పూజ గదిలోకి వెళ్ళాడు అప్పటికి నైవేద్యం పెట్టలేదు వాసంతి దేనికోసమో వంట గదిలోకి వెళ్ళింది భార్య లేకపోవటంతో పూజ అయిపోయింది కాబోలని అతను ప్రసాదం తింటున్నాడు వాసంతికి విపరీతమైన కోపం వచ్చింది

''నైవేద్యం పెట్టావనుకున్నాను సారీ వాసంతీ'' అంటూ కంగారు పడిపోతూ టపటపా చెంపలు వాయించుకున్నాడు

వాసంతి

అయినా వాసంతి కోపం తగ్గలేదు ఆరోజుల్లా భార్య ముభావంగా ఉండేసరికి కిరణ్ కి దిక్కు తోచలేదు రాత్రి వాసంతి సీరియస్‌గా మాగ్జైన్ చదువుకుంటోంది

కిరణ్ మంచంమీద కూర్చుని ''హరహర మహాదేవ! నా వల్ల ఒక పొరపాటు జరిగిపోయింది కనికరించు స్వామీ'' అంటూ నాటక ఫక్కీలో వేడుకున్నాడు అయినా వాసంతి పెదవి విప్పలేదు కిరణ్ ఊరుకోకుండా వాసంతి వెంటపడి చెవిలో జోరీగలా శంకర స్తోత్రం చేస్తుంటే వాసంతికోపం కరిగిపోయి పకపకా నవ్వేసింది

''నిజంగా శివశంకరుడున్నాడు'' కిరణ్ దణ్ణం పెట్టుకున్నాడు.

ఆ తర్వాత కిరణ్ పొరపాటున కూడా ప్రసాదం జోలికి వెళ్ళలేదు మరీ ఆగలేకపోతే వాసంతిని అడిగి గానీ తినేవాడు కాదు

* * *

వాసంతి కడుపుతో వుంది కాకినాడ నుండి ఆరోగ్యంబాగాలేదని వనజ వచ్చింది ఆమె ఇప్పుడు గర్భవతి కమలమ్మగారి సంబరం యింతా అంతా

గుర్తుంచుకో...

మనసు లేని స్త్రీని ప్రేమించకు,
మనిషి లేని సంఘాన్ని పూజించకు,
తోటివాడి అభివృద్ధిని ద్వేషించకు,
మతం అనే ''మత్తు''లో పడి
మానవత్వపు విలువల్ని కోల్పోకు

— చక్రి

కాదు ఎన్ని అమర్చినా కోడలు దిగులుగా ఉన్నట్టే కన్పించేది చివరికి ఏం చెయ్యాలో తోచక కొడుకుతో చెప్పింది

కిరణ్ వాసంతిని దగ్గిర కూర్చోబెట్టుకొని ''ఎందుకు వసూ దిగులుగా ఉన్నావట కడుపుతో ఉన్నవాళ్ళకి చాలా కోరిక లుంటాయిట ఏం కావాలో చెప్పు ఇంతవరకూ ఏమీ కోరలేదు'' అంటూ సతాయించాడు

''నిజంగా తీరుస్తారా '' వాసంతి అనుమానంగా అంది

''ఓ యస్ '' అన్నాడు హుషారుగా

''నాకు శ్రీశైలం '' వాసంతి మాట పూర్తి కానేలేదు, కిరణ్ తుళ్ళిపడ్డాడు ''అది తప్ప ఇంకేదైనా కోరుకో'' అన్నాడు

వాసంతి మాట్లాడలేదు ఆ తర్వాత రెండు మూడు సార్లు అడిగింది

భార్య కోరిక తీర్చాం గనగ సరే అన్నాడు వాసంతి ఆనందం పట్టలేక అతని చేతులు పట్టుకుని ఊపేసింది

''కానీ ఒక షరుతు నేను నిన్ను తీసుకు వెడతాను కానీ గుడి బైటే ఉంటాను నీతో బైట ఏ షికారైనా చేస్తాను గానీ, గుళ్ళోకి మాత్రం రమ్మనకు'' అన్నాడు

వాసంతి ముఖంలో ఆనంద ఆవిరైపోయింది ''జంటగా వస్తానని మొక్కుకున్నాను ఊహూ వద్దులెండి'' అంది

వాసంతి బామ్మగారు, తండ్రి రఘురామయ్యగారు వచ్చారు — శ్రీశైలం వెడుతూ వాసంతిని, కిరణ్ ని కూడా తీసుకెళ్ళాలని

వాసంతి ఎగిరి గంతేయబోయి ఆగిపోయింది భర్త ఒప్పుకోవద్దూ! 'రానంటారేమో' అనుకుంది దిగులుగా

రఘురామయ్యగారు కిరణ్ ని అడిగారు రమ్మనమని

''వాసంతికి మొక్కుకూడా ఉందిగా నాయనా'' అంది బామ్మగారు

''ఏమనుకోకండి నాకు వీలుపడదు నాకు ఇటువంటి తీర్థయాత్రలంటే ఇష్టంలేదు మీ అమ్మాయిని తీసికెళ్ళండి'' అన్నాడు ఖచ్చితంగా

కమలమ్మగారు కూడా నచ్చ చెప్పింది ''నాకు కుదరదమ్మ ఈరోజు నేను క్యాంపుకి కూడా వెళ్ళాలి'' అనేశాడు

చేసేది లేక కమలమ్మగారు గొణుక్కుంది వనజ ఆరోగ్యం బాగా లేకపోవటం మూలాన ఆవిడ వెళ్ళడానికి వీలుకాలేదు

బామ్మగారు వాసంతినయినా రమ్మని మరీ మరీఅడిగింది వాసంతి అంగీకరించలేదు సాయంత్రం కిరణ్ కాంపుకి వెళ్ళే ముందు వాసంతిని పిల్చి రెండు వందలిచ్చాడు ''నాకు అర్జెంటుగా కాంపుకి వెళ్ళాల్సిన పని తగిలింది శ్రీశైలం చూడాలని ఉందన్నావుగా పోయిగా వెళ్ళి చూసిరా రెండు వందలు సరిపోతాయా'' అన్నాడు

వాసంతి ఆశ్చర్యంగా చూసింది ''మీరు లేకుండానా!''

కిరణ్ నవ్వుతూ వాసంతి తల నిమురుతూ ''నాతో పెట్టుకుంటే ఈ జన్మలో చూడలేవు నేను నాలుగైదు రోజులుదాకా రాను నీకూ కాస్త హుషారు వస్తుంది'' అన్నాడు నచ్చచెప్తూ

వాసంతి అతని చేతులు తొలగిస్తూ ఖచ్చితంగా అంది ''నేను ఒంటరిగా వెడతానని అనలేదు పెళ్ళయితే జంటగా వచ్చి దర్శనం చేసుకుంటానని మొక్కుకున్నాను'' అంది చిరుకోపంగా

కిరణ్ చిరాగ్గా ''డోంట్ బి సిల్లీ! పూలిష్‌గా మాట్లాడకు ఆమొక్కుకునే దానివే ఏ కాశ్మీరో, ఊటినో వస్తానని మొక్కుకో లేక పోయావా?'' అంటూ పకపకా నవ్వేశాడు

వాసంతి అలా చూస్తూండగానే కిరణ్ కాంపుకి వెళ్ళిపోయాడు

''ఈయన గారిని ఒప్పించి శ్రీశైలం వెళ్ళాలంటే ఇంకో జన్మ ఎత్తాలేమో'' అనుకుంది బరువుగా

వనజని రమ్మనమని వాళ్ళ అత్తగారు ఉత్తరం వ్రాసింది ''కడుపులో ఉన్న పిల్లవు ఒట్టిచేతులతో ఎలా పంపును'' అంది కమలమ్మగారు

కిరణ్ కాంపు నుండి తిరిగి వచ్చేసరికి వాసంతి పడుకుని ఉంది ఇంటికొచ్చేసరికి శ్రీశైలం చూసిన

ఆనందమంతా నింపుకున్న ముఖంతో కళకళ్ళాడుతూ ఎదురు వస్తుందేమో అనుకున్న కిరణ్ తెల్లబోయాడు

"అలా ఉన్నావేం వసూ" కిరణ్ ఏదో అనే లోపే "బాగానే ఉన్నాను రండి స్నానం చేద్దురు గాని" అంటూ అక్కడి నుండి వెళ్లిపోయింది

కిరణ్ స్నానంచేసి వస్తుంటే వనజ "అన్నయ్యా నేను రేపు వెళ్లిపోతున్నానురా" అని చెప్పింది

"అప్పుడే! అంత తొందరేమొచ్చింది"

"వాళ్ల అత్తగారు రమ్మని వ్రాసింది" అంటూ కొడుకుని ప్రక్కకు పిల్చి—

"ఒరేయ్ బాబూ! ఉత్తమనిషి కూడా కాదు చీరపెట్టి పంపకపోతే బాగోదురా" అంది ఆరాటంగా

"ఈ నెలాఖర్లోనా" అన్నాడు విసుగ్గా

"కడుపుతో ఉన్న మనిషిరా వాళ్లకి రకరకాల కోరికలుంటాయి" తల్లి సణిగింది

"చూద్దాంలే" కిరణ్ చిరాగ్గా గదిలోకి వచ్చాడు వాసంతి కాఫీ తెచ్చింది అతను ఏవో కాగితాలు చూస్తూ "ఇంతకీ దేవిగారి తీర్థయాత్ర విశేషాలు చెప్పనేలేదు" అన్నాడు నవ్వుతూ

వాసంతి ముఖం వాడిపోయింది కాఫీకప్పు నోటి దగ్గర పెట్టుకోబోతుంటే వాసంతి చెయ్యి అడ్డు వచ్చింది ఆ చేతిలో అతను శ్రీశైలం వెళ్లమని ఇచ్చిన డబ్బు ఉంది

"ఏమిటివి" కిరణ్ చురుగ్గా చూశాడు "నువ్వు శ్రీశైలం వెళ్లలేదా మీ బామ్మ వాళ్లతో, కనుబొమలు ముడిచాడు

"ఊహు" వాసంతి వెళ్లలేదన్నట్టు తల అడ్డంగా ఊపింది

"ఎందుకని? వెళ్లమని చెప్పాగా!"

ఆగ్రహంగా అన్నాడు ఇంటికి వచ్చీ రాకముందే తల్లి చెల్లెలికి చీర పెట్టాలిరా అంది కూర్చునీ కూర్చోకముందే భార్య శ్రీశైలం వెళ్లలేదు అని అలక సాగించేసరికి అతనికి చిరాకేసింది

"ఒక్కదాన్నే వెళ్లటం ఇష్టం లేదని చెప్పాను గదండీ అత్తయ్యగారు డబ్బు కావాలంటున్నారుగా" అంటున్న వాసంతి అత్తగారు పిలవటంతో వెళ్లి పోయింది

అరగంట తర్వాత చేతిలో టిఫిన్ ప్లేటుతో వచ్చిన వాసంతికి కిరణ్ ఏవో పేపర్లు చూసు కుంటూ కనిపించాడు టేబిల్‌మీద పెట్టిన కాఫీ చల్లారిపోయింది వంద రూపాయల నోటు, రెండు ఇరవై రూపాయల నోట్లు టేబిల్‌మీద గాలికి చెదిరి పడ్డాయి

"అదే! అదేమిటి! మీరు కాఫీ త్రాగలేదూ?" వాసంతి గాభరాగా అంది

"ఇప్పుడెమీవద్దు" కిరణ్ సీరియస్‌గా అన్నాడు

అతనికి కోపం వచ్చిందని వాసంతి గ్రహించింది "సారీ! మీరు లేకుండా ఎక్కడికీ వెళ్లటం నాకిష్టం లేదని చెప్పానుగదండీ!" అంది

ఆ కంఠంలో ఏ భావం ధ్వనించిందో కానీ కిరణ్ కోపం తగ్గిపోయింది

"వనజకి ఏదో ఒకటి, మీకు నచ్చిన చీర తీసుకు రండి ఈ నెలాఖర్లో మీ దగ్గర ఎలాగూ డబ్బు ఉండదు నిజం చెప్తున్నాను నాకేం కోపం లేదు"

వాసంతి నిండుగా నవ్వుతుంటే కిరణ్ రిలీఫ్‌గా చూశాడు

వాసంతి కాఫీ వెచ్చబెట్టడానికి వెళ్లిపోయింది

* * *

ప్రియమైన తమ్ముడు కిరణ్‌కి!

వసుధక్క ఆశీర్వదించి వ్రాయునది నీకిలా ఆఫీసుకే ఉత్తరం ఎందుకు వ్రాయవలసి వచ్చిందో చెప్తాను

నాలుగేళ్ళక్రితం మీ బావగారు తిరుపతి నుండి వస్తూ యాక్సిడెంట్‌లో పోయారని నీకు తెలుసు నా వయస్సు ఇప్పుడు 33 సంవత్సరాలు ఉద్యోగం చేసుకుంటూ బాబుని పెంచాలనుకున్నాను కానీ దైవ నిర్ణయం వేరేగా ఉంది

మా ఆఫీసులో ప్రసాద్ అనే అతనితో పరిచయ మైంది అతను పెళ్ళంటూ చేసుకుంటే నన్నే చేసుకుంటానని పట్టుబట్టి కూర్చున్నాడు చాలా మంచివాడు నాకు పెళ్ళయి భర్తపోయాడని, ఒక బాబు కూడా ఉన్నాడని చెప్పినా వినలేదు ఆరు నెలల నుండి జరుగుతోంది తతంగం అంతగా అతను నన్ను కోరుకుంటుంటే నా మనసూ నాకు ఎదురు తిరిగింది

మేమిద్దరం రిజిష్టర్ మారేజ్ చేసుకున్నాము ఈ రోజు బైలుదేరి తిరుపతి వెడుతున్నాము వచ్చే టప్పుడు అక్కడికి వస్తాము అమ్మకి నామీద కోపం రాకుండా ఏం చెప్పకుంటావో నీ యిష్టం ఆవిడ ఒప్పుకోదని ముందుగా చెప్పలేదు నేను ఎన్నుకున్న మార్గం సరి అయినదే అనే నమ్మకంతో ఈ పని చేశాను

అమ్మకి నా నమస్కారములు వనజ కులాసాగా ఉందా? వాసంతి కులాసా అని తలుస్తాను వాసంతి కసలే మొహమాటం ఎక్కువ ఏదీనోరు తెరిచి అడగదు అందులో ఉత్త మనిషి కూడా కాదు ఆ అమ్మాయికేం కావాలో నువ్వే స్వయంగా అడిగి, అవి తీర్చడానికి ప్రయత్నించు ఇంతే సంగతులు

ఆశీస్సులతో

వసుధక్క

వాసంతి సంభ్రమాశ్చర్యాలతో "అబ్బ! ఎంత అదృష్టం మీకు సంతోషంగా లేదూ?" అంది

కిరణ్ వాసంతిని దగ్గరికి తీసుకుంటూ "అక్క జీవితం బాగుపడుతుందంటే నాకు మాత్రం సంతో షంగా ఉండదా వసూ! నీ ఆనందం ఒక్కమాటతో తేల్చావు కానీ నేను ఎలా చెప్పాలో నాకు తోచటం లేదు చిన్నవాళ్ళమైన నేనూ, వనజ పోయిగా కాపురాలు చేసుకుంటుంటే అక్కడ వసుధక్క ఒక్కత్తీ ఒంటరిగా బ్రతుకుతోందని గుర్తుకు వస్తే ఎంత బాధగా ఉంటుందో తెలుసా?" అన్నాడు అతని గొంతు జీరబోయింది

వాసంతి కళ్లు కూడా చెమ్మగిల్లాయి

"పద! ఈ ఆనందం పంచుకోవాల్సిన మొట్ట మొదటి వ్యక్తి అమ్మ" అన్నాడు

కమలమ్మగారు మ్రాన్పడిపోయింది "లోకం" అంటూ ముక్కుమీద వేలేసుకోబోయి ఆగిపోయింది

"ఏమిటమ్మా! వెధవలోకం దానికి భయపడే దేమిటి" కిరణ్ ఓ అరగంట లెక్చరిచ్చి ఓదార్చాడు

"పోనీలే! దాని బ్రతుకు ఓ దారిన పడితే నాకు మాత్రం సంతోషం కాదా! అలాగనే కదా నేను రోజు ఆ ఏడుండలవాడికి మొక్కుకునేది" అంది చివరకు ఆయనదే భారమన్నట్టు

"నిజం సుమండి" వాసంతి వికసించిన ముఖంతో ఏదో అనబోయింది

"వెధవ సెంటిమెంట్సూ మీరున్నూ" కిరణ్ విసుక్కున్నాడు

ఆ సాయంత్రం ఇద్దరూ డాక్టర్ దగ్గరకి వెళ్లారు

"అంత నీరసంగా ఉన్నావేం తిండి తినటం మానేశావా? లేక మీ ఆయనేమైనా దెబ్బలాడాడా?" నవ్వుతూ అంది డాక్టరు విజయలక్ష్మి

కిరణ్‌కి బాగా తెల్సిన డాక్టరామె

కిరణ్ వాసంతి వైపు చూసి చిన్నగా నవ్వి "మరే డాక్టర్! నాకిది కావాలి అని నోరు విడిచి చెప్పట్లేదు" అన్నాడు

"నీ వేవిళ్ల కోరికలన్నీ ఇప్పుడే తీర్చేసుకోవా లమ్మా" ఆవిడ హాస్యం చేసింది

"ఎంత మొత్తుకున్నా చెప్పట్లేదు డాక్టర్ అడిగీ అడిగీ నాకు కంఠశోష రావాల్సిందేగానీ ఆవిడ గారు నోరు విప్పదు మా వనజ తెల్సుగా డాక్టర్ అమ్మా, నాకు అప్పడాలు కావాలి అంటూ మొదలు పెట్టిందంటే చాక్లెట్స్ వరకూ లిస్ట్ చెప్పేది ఈవిడగారేమో అయిదునెలలైనా ఇది కావాలి అని నోరు విప్పదు"

కిరణ్ ఫిర్యాదుగా అన్నాడు కానీ ఆ మాటల్లో ధ్వనించిన బాధ, చిరాకు డాక్టర్ పసిగట్టేసింది

''నువ్వు మనసులో అలా దాచుకుంటే ఎలా వాసంతీ ? నీ కోరికేమిటో చెప్పు ఈ టైమ్‌లో ఎంత హుషారుగా ఉండాలి'' అంది

''నాకే కోరికా లేదు డాక్టర్ నోరు విప్పి అడక్కుండానే అన్నీ అమరుస్తుంటే నేనింకా ఏం కోరుకునేది'' వాసంతి మృదువుగా అంది

వాసంతి మాటలు మామూలుగా ఉన్నా కిరణ్ గుండెల్లో ముళుకుల్లా గుచ్చుకున్నాయి ఆ మాటల్లో నా కోరిక తీర్చలేదు ! అన్న భావం బాగా ఇమిడి ఉంది

''ఏది ఏమైనా ఆవిడ ఏ చీకూ చింతాలేకుండా సుఖంగా ఉండేట్టు చూడాల్సిన బాధ్యత నీది కిరణ్ '' అంది డాక్టర్

తిరిగి వస్తుంటే ''నిజంగా నీకే కోరికా లేదా వసూ'' అన్నాడు

''తీరే కోరికయితే కోరిక అని చెప్పచ్చు తీరని దానిగురించి కోరిక అని మభ్యపెట్టుకోవటం నాకు ఇష్టంలేదు'' మృదువుగా అంది వాసంతి

* * *

వసుధ, ప్రసాద్ వచ్చారు ప్రసాద్ చాలా మంచివ్యక్తి ముఖ్యంగా కిరణ్‌కి బాగా నచ్చాడు

వాసంతి కోరిక, కిరణ్ చిరాకు విన్న వసుధ తెల్లబోయింది చిన్నబోయిన ముఖంతో తల దించుకుని ఉన్న వాసంతిని చూసి వసుధ మనసు ఆర్ద్రమైంది ''నీకు తెలీదు కదూ వాసంతీ కిరణ్ చిన్నతనంలో దేవుడంటే దణ్ణం పెట్టుకునే వాడు పెద్దవాడయింతర్వాత చిత్రంగా 'ఆ దేవుడులేడు దెయ్యంలేదు '' అనేవాడు అటువంటి సమయంలో తిరుపతి నుండి వస్తూ మా వారు పోయారు రెండునెలలు గడవనే లేదు శ్రీశైలం క్యాంపునుండి వస్తూ మా నాన్నగారు యాక్సిడెంట్‌లో పోయారు మేమంతా ఖర్మ అని సరిపెట్టుకున్నాం కానీ చిత్రంగా వాడు అప్పటి నుండి పూర్తిగా నాస్తికుడైనాడు ముఖ్యంగా తిరుపతి, శ్రీశైలం అంటే మరీను నట్టేట్లో మునిగిపోయిన ఈ సంసారాన్నిఒడ్డుకి లాగడానికి వాడెంత తిప్పలు పడ్డాడో ఆ దేవుడికి తెలుసు'' అంది వసుధ కళ్ళు ఒత్తుకుంటూ

అసలే సున్నితమైన వాసంతి మనసు మరీ ఇదయిపోయింది బైటకి చెప్పకోలేని భర్త బాధ ఇదా పాపం ! అనిపించింది

అయినాసరే ఎప్పుడూ అశుభమే జరుగుతుందని ఎందుకనుకోవాలి? అతను ఒట్టి భ్రమలో ఉన్నాడు అనుకుంది

వసుధ, ప్రసాద్ వెళ్ళిపోయారు

వాసంతి నీరసంగా మంచంమీద పడుకుండిపోయింది సాయంత్రం కిరణ్ వచ్చి పడుకున్నభార్యని చూశాడు అతని కళ్ళు కుచించుకుని మళ్ళీ వెడల్పయినాయి వాసంతిలో ఏమాత్రం చలాకీతనం లేదు

డాక్టర్ విజయలక్ష్మి మాటలు గుర్తొచ్చాయి ''ఈ సమయంలో ఆడవాళ్ళు చాలా కోరుకుంటారు వాటిని తీర్చాల్సిన బాధ్యత మీకుంటుంది అందులో ఫస్ట్‌టైమ్ అసలు కాదనకూడదు'' నవ్వుతూ సలహా యిచ్చింది

వాసంతి

''ఒరేయ్ కిరణ్ ! గర్భిణీస్త్రీలకి చాలా కోరికలుంటాయి మన వనజ ఎలా ప్రాణం తీసేదో తెల్సుగా వాసంతేమిటి అలా ఊరుకుంది అందరూ మన వనజలాగే దెబ్బలాడి సాధించలేరు అన్ని కోరికలు బైటకి చెప్పకోలేరు కడుపుతోఉన్న స్త్రీ మానసికంగా బాధపడటం మంచిదికాదు దిగుళ్ళూ విచారాలు ఉండకూడదు ''

వసుధ వెళ్ళేముందుకూడా హెచ్చరించేవెళ్ళింది

నిజమే ! పిచ్చి వాసంతి ! తనకంటూ అది కావాలి, ఇది కావాలి అని ఏమీ అడగదు అడిగిందల్లా ఒక్కటే శ్రీశైలం చూపించరూ అని పెళ్ళయి నప్పటినుండీ ఆ కోరిక అలా ఉండిపోయింది! పైగా ఏదో మొక్కుట

అయిదునెలలు గడుస్తున్నా తనని ఏమైనా కోరిందా! పోనీ అడిగిన ఆ ఒక్క కోరికయినా తను తీర్చాడా ?

భర్త తిరుపతిలో మరణించిన వసుధ మళ్ళీ పెళ్ళి చేసుకుని తిరుపతే వెళ్ళింది లోపం ఎక్కడుంది?

ఎందుకో కళ్ళు తెరిచిన వాసంతి పరధ్యానంగా నిలబడిపోయిన భర్తనిచూసి ఉలిక్కిపడి లేచింది

''అరే! అలా నిలబడ్డారేం ! ఎంతసేపయింది వచ్చి నేను చూడనేలేదు పిలవకూడదా'' అంటూ హడావిడిగా మంచందిగి వచ్చింది

ఈ మూడు నిముషాల్లోనే భార్య తనగురించి అంత ఆరాటపడిపోయింది మరి ఈ మూడేళ్ళ దాంపత్యంలో ఆమె ఆరాటాన్ని తను అర్థం చేసుకున్నాడా ? ఈ విషయంలో తన మొండితనం, నమ్మకం గొప్పవా? భార్య తనపట్ల ప్రదర్శించే ఈ ప్రేమాభిమానాలు గొప్పవా ?

''కాఫీ తీసుకోండి ఏమిటో అలా మొద్దులా పడుకుండిపోయాను'' అంది బాధపడిపోతూ

ముఖం కడుక్కుని బొట్టు పెట్టుకుందేమో! ఫ్రెష్‌గా కనిపించింది కిరణ్ భార్యవైపు ఆరాధనగా చూశాడు

రెండురోజుల అనంతరం !

రాత్రి భోజనాలయినాయి వాసంతి తీరిగ్గా కూర్చుని మాగ్జైన్‌లో బొమ్మలు చూస్తోంది కిరణ్ వాసంతి ప్రక్కన కూర్చుని ''వసూ'' అని పిల్చాడు

వాసంతి మాగ్జైన్ ప్రక్కన పడేసింది

''నువ్వు నన్ను చాలాచెడ్డవాడిని చేస్తున్నావు ''

వాసంతి కనుబొమ్మలు పైకి లేచినాయి ''ఏమిటీ'' అన్న ఆశ్చర్యం కదలాడింది చూపులో ''అవును ! నువ్వో బుద్ధిమంతురాలివ్వీ, నేనేమో బాగా చెడ్డవాడిని'' కిరణ్ మూతి బిగించి అన్నాడు

''అలా అని ఎవరన్నారుట'' వాసంతి నవ్వింది

''ఎవరో అనేదేమిటి ! స్వాత్తు నాకు అక్కగారు, నీకు వదినగారూ అయిన వసుధే అన్నది నీ కిప్పటికి అయిదోనెల కూడా దాటబోతూంది కదా నువ్వు నన్ను ఒక్కకోరికైనా కోరావా ? పోనీ కోరావే అనుకో తీర్చమని దెబ్బలాడావా'' అన్నాడు

వాసంతి ముఖం వాడిపోయింది చప్పున లేచి అక్కడున్న మాగ్జైన్స్ టేబుల్‌మీద సర్దసాగింది మొదటినుండీ బొమ్మకొంగు పట్టుకుని తిరగటం అలవాటైన వాసంతికీ, ఈ గుళ్ళూ, గోపురాలు, పూజలూ వ్రతాలంటే ఎనలేని ఇష్టం చచ్చేంత సరదా దానికితోడు అపారమైన నమ్మకం

''నీకే కోరికా లేదా వసూ'' లాలనగా అడిగాడు

లేదన్నట్టు తలూపింది

''నిజంగా ! అలా అని నోటితో చెప్పు ''

''నిజంగా నాకే కోరికాలేదు'' అలా అంటోంటే వాసంతి కంఠం వణికింది కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి కిరణ్ దగ్గరికి వస్తాడేమో అని ఎదురు చూసిన వాసంతికి నిరాశే అయింది

కిరణ్ మౌనంగా బీరువా తెరిచి వాసంతి బట్టలు, తన బట్టలు మడతపెట్టి సూట్‌కేస్‌లో సర్దుతున్నాడు

వాసంతి కళ్ళు వెడల్పు చేసుకుని చూస్తూ ''ఇప్పుడెందుకు'' అంది

కిరణ్ తలెత్తి ''నిజమే ! ఇన్నాళ్ళూ నేను మూర్ఖంగానే ప్రవర్తించాను అందుకే శ్రీశైలం ప్రయాణమై వెడుతున్నాను రేపు ఉదయాన్నే'' అన్నాడు

''క్యాంపా'' వాసంతి గొంతులో ఆశ

''కాదు నా ముద్దుల భార్య వాసంతి కోరిక తీర్చడానికి భయపడకు గుడిబైటే వదిలెయ్యనులే నీతో గుడిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తాను దణ్ణం పెడతాను అభిషేకం చేస్తాను ''

కిరణ్ అంటున్నదేమిటో అర్థమైన వాసంతి సంభ్రమంగా చూసింది ఇన్నాళ్ళకి ఆ ముఖంలో ఎన్నడూ చూడని వింత మెరుపుల్ని కిరణ్ ఇప్పుడే చూశాడు

కిరణ్ పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి

''శ్రీశైలమా ? నిజంగా '' వాసంతి సంభ్రమంగా దగ్గరికి వచ్చి చప్పున అతని భుజం మీద వాలి బావురుమంది

''నిజంగానే ! పాప పుడితే పార్వతి బాబు పుడితే మా నాన్నగారి పేరు శివా '' కిరణ్ అల్లరిగా నవ్వాడు

తడిసిన కనురెప్పలు రెపరెపలాడిస్తూ ఫక్కున నవ్వింది వాసంతి ★

ఆ తరువాత నీ యిష్టం!

కోపం
పెట్రెడిన్ లాంటిది !
ద్వేషం
ఆర్సెనిక్ ఆక్సైడ్ లాంటిది !
స్వార్థం
పొటాషియమ్ సయనైడ్ లాంటిది !
ప్రేమ
ఆక్సిజన్ లాంటిది !
క్షమ
సలైన్ వాటర్ లాంటిది !
త్యాగం
గ్లూకోజ్ యింజక్షన్ లాంటిది !

— డా గుమ్మనూరు రమేష్‌బాబు